

శ్రీ విజయ భారతి ఫిలింస్ సమర్పించు

సామ్రాట్ పృథ్వీరాజ్

తెలు

రాణీ సంయుక్త

మాటలు, పాటలు: ఆనిసెటి . నిర్మాత: T. దశరధరామి

తారాగణం

జయరాజ్, అనితాగుహా, ఉల్లాస్, చాంద్ వుస్మాని,
సప్రు. బి. ఎమ్. వ్యాస్, ప్రేమదీప్,
భగవాన్, సుందర్

నేపథ్య గాయకులు

ఘంటసాల, పి. బి. శ్రీనివాస్, పిఠాపురం
నాగేశ్వరరావు, సుశీల, జానకి.

★

టెక్నిషియన్స్

మాటలు పాటలు ... అనిసెట్టి
సంగీతం ... వసంతదేశాయి, బి. గోపాలం
స్టూడియో ... గోల్డ్
రికార్డింగ్ ... మోహన్ సుందరం,
... మినూకాత్రిక్
పబ్లిసిటీ ... ఇ. శ్రీనివాసులు
ఎడిటర్ ... బి. హరినారాయణ

దర్శకత్వం :
ఆర్. సఖ్లీ భట్

నిర్మాత :
టి. దశరధ రామిరెడ్డి

సామ్రాట్ పృథ్వీరాజ్

(రాణీ సంయుక్త)

కథా సంగ్రహం

భారత చరిత్రలో మహావీరుడుగా పేరెన్నికగన్న సామ్రాట్ పృథ్వీరాజ్ దేశంలో చెల్లాచెదురుగా ఉన్న రాజ్యాలను ఐక్యం చెయ్యడానికి ఎన్నో విధాల ప్రయత్నించాడు. కనౌజ్ నేలే జయచంద్రుడు, కాంగడా రాజ్యాన్నేలే అహుల్యారాయ్ ఆయనను బలపరచివుంటే ఘజినీ సుల్తాన్ భారత దేశాన్ని జయించగలిగి వుండేవాడు కాదు.

ఘజనీ మహమ్మద్ భారత దేశాన్నాక్రమించడానికి ప్రయత్నించి మూడవసారిగూడా ఓడిపోయినప్పుడు పృథ్వీరాజ్ అతన్ని క్షమించివదలి వేశాడు.

పృథ్వీరాజ్ దేశదేశాలనూ జయించి తన విజయపతాక ప్రతిష్ఠించిన కాలంలో కర్నాటకి అనే గుజరాత్ రాజనర్తకి పట్టుబడింది. ఆమె గూఢచారిణి అని తెలిసిగూడ క్షమించి తన ఆస్థానంలో రాజనర్తకిగా నియమించాడు. ఆమె మోహంలో పడి ప్రధాన మంత్రి కైమాస్ ఆమెను బలాత్కరించ ప్రయత్నిస్తె అతన్ని చంపివేసి ఆమెను రక్షించాడు. ఆమె తనసౌందర్యముతో ఆయన్ని వశంచేసుకోవాలని చూస్తే "దీపం ఇంటికి వెలుగు నివ్వడానికేగాని, ఇంటిని దహించడానికి కాదు" అని ఆమెకు నీతిబోధచేశాడు.

జయచంద్రుని కుమార్తె సంయుక్త ఆయన్ని ప్రేమించితే, ఆమెకు కర్నాటకి తోడ్పడింది. సంయుక్త స్వయంవరం సందర్భంలో పృథ్వీరాజును

పరాభవించడానికి జయచంద్రుడు ఆయన ప్రతిమను ద్వారపాలకుని స్థానంలో ఉంచితే, పృథ్వీరాజు మహా సాహసంతో ఆమెను సభా మంటపం నుండే ఎత్తుకు వెళ్లాడు.

జయచంద్రుడు ఆగ్రహంపట్టలేక, ఘజనీ సుల్తాన్‌ను భారత దేశంపై దండెత్తమని ప్రోత్సహించాడు. అహుల్యారాయ్ గూడా ఢిల్లీసింహాసనం వశం చేసుకోవాలనే దురాశతో కుట్రదారులలో చేరాడు. పృథ్వీరాజ్ మిత్రుడైన కవిచంద్ దేశద్రోహం చెయ్యవద్దని సలహా చెప్పబోగా అహుల్యారాయ్ అతన్ని ఖైదు చేస్తాడు.

ప్రధానమంత్రి కైమాస్ మరణించి, అహుల్యారాయ్, జయచంద్రులు తనకు ద్రోహం తలపెట్టిన ఈస్థితిలో ఘజనీమహమ్మద్ భారత దేశంపై దండయాత్ర ప్రారంభించగా పృథ్వీరాజ్ తనస్వశక్తి మీదనే ఆధారపడి శత్రువులతో మహత్తర పోరాటం సాగించాడు.

ఆపోరాటంలో ఘజనీమహమ్మద్ పృథ్వీరాజును ఓడించి, బంధించి అతని కండ్లు పొడిచివేశాడు. ఆదీనస్థితిలోగూడా పృథ్వీరాజు ఘజనీ సుల్తానుపై ఏవిధంగా పగసాధించాడు?

భారత వీరపుత్రుల బలపరాక్రమాలుచూడండి!

ఆనందించండి !!

పాటలు

1 పాట పాడినవారు : పి. సుశీల

ఘుమఘుమలా వెదజల్లే
యౌవనమే నీదోయీ
ప్రీతిమీర నను జేరా రావోయీ ||ఘుమఘుమలా||

ఈ రేయి హాయీ, నిదురించె నోయీ
స్వప్నాలె లోకమ్ము, సాగించె నోయీ
చెలినే, కనవో, మోహనమూర్తి
నెలరాజువై, ప్రేమ వెలిగించవోయీ
హృదయమ్ము దోచే, మన్మథుడవోయ్
కలలే, ఇలలో, వెలయించ రావోయీ ||ఘుమఘుమలా||

అందాల తారా, కంపించె నోయీ
స్నేహమ్ము కోరి, తపియించె నోయీ
ఆశించరాదా, అనురాగమ్మే
మగువ మోహం. మధురమ్ము గాదా
మదిలో ప్రణయం నింపలేవోయ్
భక్తితో నిన్నే, సేవింతు రావోయీ ||ఘుమఘుమలా||

2 పాట పాడినవారు : ఎస్. జానకి

ఈ రేయీ, మేఘమాలా!
కన్నె మనసే, కలచు టేలా
ఏల భువి ఈ ప్రళయ లీలా!
కారు మేఘా లాక్రమించి
కలగె నీ లోకం!
ప్రణయ లోకాలే మథించే

విరహిణీ శోకం!
ప్రళయ శివునీ, డమరుకముగా
భువన మూగే, మనసు మ్రోగే ॥యీ రేయీ॥
యీ ప్రపంచ మ్మంతటా, పెను
చీకటే మూగే
మధుర ప్రేమలె, కరగి దుఃఖపు
చేరులై సాగే
శాంతి లేదా, జీవితానా
ఆగదా కన్నీటి వానా ॥ఈ రేయీ॥

3 పాట పాడినవారు : పి. నాగేశ్వరరావు.

సాకి: అయ్యా వినండి,
కవిచందు, అవధాన మ్మిదియే
ధన్యుడవయా, జయచంద్ర రాజా
మహాద్భుతం పాడించె నన్నె
సరస్వతీ మాతా!
గగనం భూమీ, గడగడ లాడించే
కదన సింహమా జయచంద్రుడే
అహా, మీసాల్ దూసిన కత్తు లోహూహూ
ఆ చూపులు అవి బాణా లోహూ

పాట: ఆ జయచంద్రుడె రాజ నీతిలో
తానే రామచంద్రు డనిపించె
ధర్మం, నీతీ, తప్పక నాకే
మిత్రుని వోలె స్వాగత మ్మిచ్చె
అంతఃపురమును రక్షించుటకై
అగడ్త నొకటి నిర్మించె

అహా, పత్నులకై నా ప్రాణభీతి యే
పగతుర సేనదాట శక్యమౌ
సుగుణ రాసి సంయుక్తను తా నే
స్వయంవరం ప్రకటించె

అహా, మహాప్రభువులే, హాఁ అహాహా
మహా ప్రభువులే. పంక్తులు తీరిరి
పాణిగ్రహణ మాసించిరీ
అహా, యీ మహోత్సవం దర్శించుటకై
తరలివచ్చె నీ జగమంతా

అహా, నామాటలకే, నాపాటలకే
కంపిచెద రేలయ్యా
మీలో భీతికి కారణమేమో
ఏమో, ఏమో, ఏమో
ఈ భయమేల జయచంద్రా

4 పాట పాడినవారు : ఘంటసాల & కోరస్

మన దారి కనిపించెరా, మానవా
మన దారి కనిపించెరా, ఓహోహో
దిగంతాలె మనకై
దివ్యజ్యోతు లాయె
నీవె త్యాగమూర్తి, ||ఈదేశం||
నీవె దివ్యజ్యోతీ|| మనదారి కనిపించేరా ఘంటసాల & కోరస్.
ఓహో ఓహో ఓహో ర్పంచగ రారా
ఓహో ఓహోహో ల ధర్మమురా

అంధకారమ్మె భువి నావరించునో ఆవరించునో
అలలై సుడిగుండాలై ప్రవహించునో ప్రవహించునో
వీడకోయ్, ధైర్యమే
కానవోయ్, గమ్యమే
ఇలా సాధించు, ఆదర్శమే ||మనదారి
కాంక్షలన్నీ నేడే ఫలియించులే
కారుమేఘాలన్నీ చలియించులే
జయం నీదేనురా, భయమ్మింకేలరా
జగతి, నీకీర్తి కొనియాడురా,
ఓహో ఓహో ఓహో
ఓహో ఓహో ఓహోహో ||మనదా||

5 పాట   పాడినవారు : పి. బి. శ్రీనివాస్ & జానకి

నీ మాతృభూమియే, ప్రీతిమీర
పిలిచేనోయీ వినవోయ్!
ఈ దేశం స్థితి కనవోయీ
సందేశం వినవోయీ

యంతయూ కీర్తించును, నీ
పాట: ఆ రగాథా
తానే వీరులరక్తం
ధర్మం, నీతీ, త..,
మిత్రుని పోలె సా మాతృభువి
అంతఃపురమును రక్షిం
అగ్ర నొకటి నిర్మించ

జగతిలో శత్రువులతో పోరి
జయించగ, దీక్షను పూనాలోయ్! ॥ఈదేశం॥

సాకి: పూజ్యమైన యీ భువిని పూర్వం
కౌరవ పాండవులు జీవించిరయా
ఆప్తులమధ్య, ఆకలతలతో
సర్వనాశనమై గతియించిరయా
కాలమే గాడ్పుగ సాగెనులే, పోయిరే
మహామహులు అపుడే, వారి
ప్రాభవం మట్టిగా మారె
త్యాగమే, శాశ్వతమీ జగతీ ॥ఈదేశం॥
లేవోయ్, లేవోయ్!
లేవోయ్ భరత ప్రాణాలిచ్చి
నిలుపవో దేశప్రతిష్ట!
లేవోయ్ గైకొనవోయీ ఖడ్గం
ఇదియే వీర ప్రతిజ్ఞ
వీడవోయ్, వ్యర్థ విలాసాలూ
చూడవోయ్, జనుల విషాదాలూ
నేడు నీధర్మం సెరవేర్చు
దేశ స్వాతంత్ర్యమునే సాధించు
జీవితము,
ధన్యమ్మౌనోయీ ॥ఈదేశం॥

6 పాట పాడినవారు : ఘంటసాల & కోరస్.

గురువు : మాతృభూమి స్వేచ్ఛకై జీవాలే అర్పించగ రారా
స్వేచ్ఛా దేవిని, సేవించుటయే వీరుల ధర్మమురా

జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ!

గురువు : జననీ జన్మభూమిరా, స్వర్గసీమ యౌనురా
కోరస్ : జననీ జన్మభూమిరా, స్వర్గసీమ యౌనురా
గురువు : జనుల జీవితాలు, త్యాగమయం ధన్యమౌనురా
కోరస్ : ధన్యమే ఈ జీవితం: ||జననీ జన్మభూమి||
గురువు : విశ్వమంత ప్రతిధ్వనించు, వేదములిట పుట్టెరా
కోరస్ : వేదములిట పుట్టెరా
గురువు : మహాదైశ్వర్యాల నిలయమిరా, భూమి రత్నగర్భరా
కోరస్ : భూమి రత్నగర్భరా
గురువు : ధర్మజ్యోతి దీప్తులై, జ్వలించిరా మహాత్ములే
స్వాతంత్ర్య దివ్య లక్ష్మినే, వరించినారు వీరులే
కోరస్ : స్వాతంత్ర్య దివ్యలక్ష్మినే, వరించినారు వీరులే ||జననీ జన్మభూమి||
గురువు : కత్తినెత్తి మాతృదేశ, ధన్యకీర్తి నిల్పరా
కోరస్ : ధన్యకీర్తి నిల్పరా
గురువు : జీవితమ్మె స్వేచ్ఛ కంకితమ్ము జేసి పోరరా
కోరస్ : అంకితమ్ము జేసి పోరరా
గురువు : నీదృఢ ప్రతిజ్ఞయే ఈలోకమంత మెచ్చురా
మహాద్భుతం, నీసాహసం, యీ విశ్వమే జయించురా
కోరస్ : మహాద్భుతం నీసాహసం
యీ విశ్వమే జయించురా ||జననీ జన్మభూమి||
గురువు : మాతృదేశ ముక్తిదాత, మహిత కీర్తినీదరా
కోరస్ : మహిత కీర్తినీదరా
గురువు : ప్రజాశక్తియైన ప్రచండోగ్ర మూర్తినీవెరా

కోరస్ : ప్రచండోగ్రమూర్తి నీవెరా

గురువు : పద పద వోయ్ వీరుడా, స్వతంత్ర దివ్య సూర్యుడా
నీదు జయపతాకమే, విహాయసాన వెల్గురా

కోరస్ . విహాయసాన వెల్గురా
జననీజన్మభూమి స్వర్గసీమయౌనురా॥

7. పాట — పాడినవారు : ఘంటసాల

అపజయ మెరుగని వీరుడా!
ఆవేదన చెందకురా!
నీ సాహసమే నిఖిల జగతి
ఆదర్శముగా నిలచురా!

8. పాట — పాడినవారు : ఘంటసాల

భారత మాత వీరపుత్రుడీ పావనమూర్తి
పృథ్వీరాజ చక్రవర్తి!
ధర్మ సంస్థాపనకై ప్రాణమ్ములనే
అర్పించిన ఓ త్యాగమూర్తి
నీ హిమాలయోన్నతమౌ ఖ్యాతి
మహావీరులకు మరణం లేదని
ప్రకటించును ఈ జగతీ
భారత స్వాతంత్ర్య దివ్య చిహ్నమై
ప్రభవిల్లును ఈ జగతీ
ప్రభవిల్లును ఈ జగతీ!